క్లుప్తంగా

అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

చీరాల టౌన్: ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ ఆదేశాలతో పోటీచేస్తున్న 15 మంది అభ్యర్థులకు గుర్తులు (సింబల్స్) కేటాయించామని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ప్రధాన పార్టీ అభ్యర్థులైన కరణం వెంకటేష్ (వైఎస్సార్ సీపీ- ఫ్యాన్), ఎంఎం కొండయ్య (సైకిల్), ఆమంచి కృష్ణమోహన్ (హస్తం), కాటి మార్క్ (బీఎస్పీ ఏనుగు), పోలిశెట్టి శ్రీనివాసరావు (గాజు గ్లాసు-స్వతంత్ర అభ్యర్థి), షేక్ అబ్దుల్ బషీర్ (నిచ్చెన-ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్), అంకమ్మగాంధీ లగడపాటి (పిరమిడ్ పార్టీ-టెలివిజన్), తన్నీరు విజయ్ (రీఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా- కరెంటు స్తంభం), శీలం రవికుమార్ (లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ-బావి), శీలం వెంకటేశ్వర్లు (జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక-గ్యాస్ సిలిండర్), ఆసాది ఆంజనేయులు (స్వతంత్ర-వజ్రం), తేళ్ల రాంబాబు (స్వతంత్ర- విజిల్), పఠాన్ కాలేషా (స్వతంత్ర-బ్యాటరీ టార్చి), పింజల శాంతారాం (స్వతంత్ర-బ్యాట్), పావులూరి రవీంద్రబాబు (స్వతంత్ర-మైక్) గుర్తులు (సింబల్స్)ను కేటాయించామని ఆర్వో తెలిపారు.

చంద్రబాబు హామీలను నమ్మడం లేదు

చినగంజాం: టీడీపీ మేనిఫెస్టోలో చంద్రబాబు హామీలను నమ్మి కూటమికి ఓటు వేసే వారు లేరని బాపట్ల జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు మేడికొండ సునీల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2014 మాదిరిగానే ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో మొత్తం మోసమన్నారు. ప్రస్తుతం అతను అదే పార్టీకి ప్రచారం చేస్తూ టైటిలింగ్ యాక్ట్ మీద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడన్నారు. ఈ యాక్ట్ తెచ్చింది కేంద్ర ప్రభుత్వం అని, ప్రశ్నించాల్సింది కేంద్ర ప్రభుత్వాన్ని అని మరి కూటమి అభ్యర్థులు కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించటం లేదని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిను జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

చేనేతలను ఆదుకున్నది సీఎం జగనే


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

మార్టూరు: రాష్ట్రంలో చేనేతలను ఆదుకున్న ఏకైక సీఎం జగన్ మోహన్‌రెడ్డినే అని ఎమ్మెల్సీ పోతుల సునీత పేర్కొన్నారు. గురువారం మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో భాగంగా వలపర్ల వీవర్స్ కాలనీలో ప్రతి గడప గడపను సందర్శిస్తూ జగనన్న ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ అభివృద్ధి నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పర్చూరు మాజీ ఎంపీపీ కొల్లా వెంకట్రావు, దగ్గుబాడు గ్రామ సర్పంచ్ గేరా రవీంద్రనాథ్ ఠాగూర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్ సాధ్యం


చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకొని మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి


జగన్‌కే మా ఓటు.. అని హనిమిరెడ్డికి చెప్తున్న వృద్ధులు

- ప్రచారంలో అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి
- హనిమిరెడ్డికి బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

బల్లికురవ: మీ ఇంట్లో మంచి జరిగితేనే వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయండి.. అని చెప్పే దమ్ము, ధైర్యం ఉన్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమేనని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. గ్రామ కూడలిలోని హనుమత్ షిర్డీ సాయిబాబా అనుగ్రహ ధ్యాన మందిరంలో అర్చకులు ఐ మధుబాబు, సుధీర్‌శర్మ ప్రత్యేక పూజలతో బాబా, ఆంజనేయునిస్వామి ఆశీస్సులు హనిమిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ఏ ముఖ్యమంత్రి మంచి జరిగితేనే ఓటేయండని చెప్పలేదన్నారు. కులమత పార్టీలకు అతీతంగా సచివాలయ వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పాలన అందించారన్నారు. ఈ దఫా ఎన్నికల్లో మహిళలు, రైతులు యువతకు అధిక ప్రాధాన్యతతో ప్రకటించిన ఈ మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఎంతో బాగుంటుందన్నారు. బీజేపీతో ప్రమేయం లేకుండానే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మేనిఫెస్టోను ప్రకటించి ప్రజలను మోసం చేశారన్నారు.

వృద్ధులను మోసం చేసిన ఘనత చంద్రబాబుదే..

ఒకటో తేదీ ఇంటి వద్దే పింఛన్లు అందుకుంటున్న అవ్వాతాతలను ఇబ్బందులు గురిచేసేందుకే బ్యాంకుల చుట్టూ చంద్రబాబు ఆయన సన్నాహితుడు నిమ్మగడ్డ తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవ్వా, తాతల మదిలో జగనన్న చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో తనకు ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు ఫ్యాన్‌గుర్తుపై రెండు సార్లు బటన్‌నొక్కి ఆశీర్వదించాలని ఇంటింటికి బుక్‌లెట్‌లు అందజేశారు. ప్రచారంలో కె. రాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్ స్థానిక నేతలు తాతయ్యగారి రామయ్య, చల్లగుండ్ల వీరాంజీ, రత్తయ్య, ఒంగోలు కృష్ణయ్య, జంగ్రాజుపల్లి రమేష్, బండి పుల్లయ్య, జంగ్రాజుపల్లి మాతయ్య, ఏటి నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి అండగా ఉంటాం..


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరాం

- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

వేటపాలెం: ప్రతి పేద వాడికి అండగా ఉంటామని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి హామీ ఇచ్చారు. స్థానిక రజక, పద్మశాలీ సామాజికవర్గాల ప్రజలతో ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం గురువారం రాత్రి నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కరణం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. పేదల సంక్షేమే లక్ష్యంగా అన్ని పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని గుర్తు చేశారు. ప్రతి పేద వాడికి నేరుగా లబ్ధి చేకూరే విధంగా పథకాలు రూపకల్పన చేశారన్నారు. ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి నివేశ స్థలంతో పాటు ఇళ్లు అందించామని తెలిపారు. మీకు ఎటువంటి అవసరం వచ్చినా నా దగ్గరకు రావాలని సూచించారు. రజకులు, పద్మశాలీలు వారి ప్రాంతాలకు సంభందించిన కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జరగబోవు ఎన్నికల్లో కరణం వెంకటేష్‌ను, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, కంచి సాంబిరెడ్డి, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, జార్జి శ్యామ్యేలు, చెన్నయ్య, శ్రీనివాసరావు, జిడుగు మస్తాన్, కరణం మురళీ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు


మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

- అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల టౌన్: సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందిన సంక్షేమం, అభివృద్ధికి ఓటేయాలని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మండలం బుర్లవారిపాలెం పంచాయతీ పరిధిలో పిట్టువారిపాలెం గ్రామంలో మాజీ ఎంపీ చిమటా సాంబుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు మన రాష్ట్రంలో అమలు చేసిన ఘనత ఒక్క సీఎం జగన్‌కే దక్కిందన్నారు. మళ్లీ అటువంటి పాలన రావాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలంటూ మనల్ని మోసం చేసేందుకు వస్తున్నారని విమర్శించారు. తనను చీరాల ఎమ్మెల్యేగా, ఎంపీగా నందిగం సురేష్‌లు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నందిగం వెంకట్, పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, పిట్టు పోలయ్య, జేసీఎస్ మండల ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, బుర్ల నవయగారి వెంకట్రావు, ఎర్ర శ్రీను, అర్జున్, ఒల్లు సోమయ్య, గవిని వెంకటేశ్వరరావు, ఆరే ఏసయ్య, కే మరియదాస్, గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

పర్చూరులో వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలి


ఎన్నికల ప్రచారంలో భాగంగా సోపిరాలలో పర్యటిస్తున్న యడం లక్ష్మి


మార్టూరు జగనన్న కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న యడం లక్ష్మీ దీపక్


చినగంజాంలో బాలాజీని గెలిపించాలని ప్రచారంలో ర్యాలీ నిర్వహిస్తున్న బ్రహ్మానందరెడ్డి

- బాలాజీ గెలుపు కోసం కుటుంబ సభ్యుల ప్రచారం
- గ్రామాల్లో ఊపందుకున్న పార్టీ శ్రేణుల ప్రచారం

చినగంజాం/యద్దనపూడి/మార్టూరు/కారంచేడు: పర్చూరులో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తామని వైఎస్సార్ సీపీ శ్రేణులు పేర్కొన్నారు. పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ గెలుపు కోసం ఓటర్లందరూ కలసి కట్టుగా కదలి రావాలని బాలాజీ సోదరి యడం లక్ష్మి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆమె గురువారం రాత్రి మండల కేంద్రం చినగంజాం లోని సోపిరాల గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. సోపిరాల గ్రామంలో ఆమెకు అపూర్వ స్వాగతం లభించింది. తమ సొంత ఆడపడుచు ఇంటికి వచ్చిన విధంగా వారు ఆమె పట్ల ఆదరణ చూపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాటుకూరి బాబురావు, కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్, ఎంపీటీసీ పద్మప్రియ సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్, పర్వతరెడ్డి వెంకయ్య, ఏ శ్రీరామకృష్ణ, పీ షాహిద్, ఏ శ్రీనివాసరెడ్డి, పఠాన్ సుభాని, స్టాలిన్, ఎస్ రామకృష్ణ, ఎస్‌కే కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

✦ యడం బాలాజీని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం రాత్రి చినగంజాంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో చినగంజాంలోని ప్రధాన వీధులలో ర్యాలీని ఓటర్లను అభ్యర్థిస్తూ కొనసాగింది. చుండి బజార్, మసీదు పేట, కొత్తారు రోడ్, వాసవీ సత్రం వీధి, శివాలయం వీధి, ఇస్లాంపేట, స్టేషన్ రోడ్, మెయిన్ రోడ్ మీదుగా ర్యాలీ కొనసాగింది. ప్రతి ఇంటికి వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలంటూ కరపత్రాలను అందజేస్తూ 100 మందితో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి, ఎం నటరాజ్, యూ ఆదినారాయణ, ఇసూబ్, సుభానిబాబు, షాకీర్, కే నాగరాజు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

✦ యద్దనపూడిలో ఎంపీపీ పులగం రజనీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, గన్నవరంలో జేసీఎస్ మండల కన్వీనర్ ధూళిపాళ్ల వేణు, సర్పంచ్ అన్నమ్మ, ఉప సర్పంచ్ చెరుకూరి వేణు, పూనూరులో సర్పంచ్ మేకా సుధాకర్, మాజీ సొసైటీ అధ్యక్షుడు పిడపర్తి రామకోటిరెడ్డి, బత్తుల ఆంజనేయప్రసాద్, పఠాన్ అయూబ్‌ఖాన్, దేవగిరి సుబ్బారెడ్డి, బొబ్బేపల్లి శ్రీకాంత్, యనమదల సర్పంచ్ రాయి పృథ్వీరాజ్, మారెళ్ల శ్రీధర్, జాగర్లమూడిలో సర్పంచ్ ఎమ్మెలమ్మ, తమ్మా అమ్మిరెడ్డి, నక్కా పోతిరెడ్డి, సూరవరపుపల్లిలో సర్పంచ్ ఎస్ వెంకటప్పయ్య, చిమటవారిపాలెంలో సర్పంచ్ గనిపిశెట్టి వెంకాయమ్మ, ముప్పల రాంబాబు, గనిపిశెట్టి వెంకట్రావు, శ్రీనివాసరావు, తదితరులు పార్టీ ప్రచారం ముమ్మరంగా చేపడుతున్నారు.

✦ మండల కేంద్రమైన కారంచేడు యజ్ఞశాలపేట, ఆశ్రమం సెంటర్, కాలువ సెంటర్‌లలో వైస్ ఎంపీపీ యార్లగడ్డ ఆధ్వర్యంలో బాలాజీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తేళ్ల చింపిరమ్మ, దగ్గుబాటి రామన్న, గొట్టిపాటి పున్నయ్య, పాదర్తి వెంకటరత్నం, నూర్‌బాషా మీరయ్య, ఊటుకూరి రమేష్, పోతిన రంగయ్య, మైలా సంజీవ, పోతిన వాసు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

✦ మార్టూరు జగనన్న కాలనీలో అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ సోదరుడు లక్ష్మీ దీపక్ మాట్లాడుతూ మార్టూరులో రోడ్డు పక్కన 15 ఎకరాల భూమిలో 550 ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మౌలిక వసతులతో గృహ నిర్మాణాలు పూర్తి చేసి కాలనీని ఏర్పాటు చేసిన జగనన్నను మనం మరువరాదన్నారు. ఈ నెల 13 వ తేదీ జరుగనున్న ఎన్నికల్లో పర్చూరు ఎమ్మెల్యేగా యడం బాలాజీని, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌లకు సీలింగ్ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచి కాకోలు రామారావు, మండల కన్వీనరు పఠాన్ కలేషా వలి, ఎస్సీ సెల్ కన్వీనర్ అట్లూరి సుకుందరావు, జెసిఎమ్ కన్వీనరు గర్నెపూడి రవి చంద్, సులేమాన్, కొండ మస్తాన్, రషీద్, రాజా నాయక్, మోషే నాయక్, చిన వెంకటేశ్వర్లు, కరిముల్లా తదితర నాయకులు పాల్గొన్నారు.


పూనూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కారంచేడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీలు

నవరత్నాలతో ప్రతి ఇంట్లో ఆనందాలు


దేశాయిపేట ఇంటింటి ప్రచారంలో కరణం గీత, గోరంట్ల సుధారాణి

- ఎన్నికల ప్రచారంలో కరణం కుటుంబ సభ్యులు

వేటపాలెం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాను గుర్తు పై ఓటు వేసి తిరిగి జగనన్నను సీఎంగా చేసుకుందాం.. అయితే ప్రస్తుతం ఇస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసున్న కరణం వెంకటేష్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కుమార్తె గోరంట్ల సుధారాణి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండలంలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని ఐటీఐ కాలనీ, ఎస్సీ కాలనీ, రామనగర్‌లో కరణం వెంకటేష్‌కి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలుకరించి ఈ ప్రభుత్వంలో పేద కుటుంబాలకు జరిగి మేలు, అభివృద్ధిని గురించి వివరించారు. వీరికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. శిరిడీ సాయిబాబు దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను,ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మీ, మండల ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతరావు, చల్లా జనార్దనరావు, బుల్లి బాబు, రంగారావు, రవికుమార్ బాబు, బ్రహ్మయ్య, గోపి, క్రాంతికుమార్, రాజా, రాంబాబు, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, రాజశేఖర్, మల్లీ వైష్ణవి, కౌన్సిలర్ గోలి స్వాతి, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు మార్పు బాలే, వాసిమళ్ల బ్రదర్స్ పాల్గొన్నారు.

ఈవీఎంల పరిశీలన

పర్చూరు (చినగంజాం): పర్చూరు నియోజకవర్గ పరిధిలో ఈవీఎంల భద్ర పరచబడిన పర్చూరు జూనియర్ కాలేజీలోని స్ట్రాంగ్ రూంను గురువారం అధికారులు సందర్శించి పరిశీలించారు. నియోజకవర్గానికి కేటాయించబడిన ఈవీఎం, వీవీపీటీ, సీయూ, బీయూలను కమిషన్ చేయు కార్యక్రమలో రిటర్నింగ్ అధికారి, బాపట్ల ఆర్డీఓ జీ రవీందర్ ఆధ్యర్యంలో నిర్వహించారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులు హాజరు కాగా వారి సమక్షమలో స్ట్రాంగ్ రూంలోని ఈవీఎంలను బయటకు తీసి వాటిని సెక్టార్ అధికారులకు కేటాయించబడిన పోలింగ్ కేంద్రం వారిగా పరిశీలన చేశారు. కార్యక్రమంలో పర్చూరు ఏఆర్‌ఓలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చీరాల అర్బన్: చీరాల డి-2 సెక్షన్ పరిధిలోని ఫీడర్ల వార్షిక మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ టి.శ్రీనివాసరావు గురువారం తెలిపారు. 33 కేవీ జాండ్రపేట, గంజిపాలెం, కొత్తపేట 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

చంద్రబాబుకు ఓటు వేస్తే పంగనామాలు


మేదరమెట్ల గాంధీనగర్‌లో ప్రచారంలో పాల్గొన్న వైవీ భద్రారెడ్డి


బైటమంజులూరులో ప్రచారం నిర్వహిస్తున్న పానెం ఆదిలక్ష్మి

- ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి
- ఎన్నికల ప్రచారంలో హనిమిరెడ్డి కుటుంబ సభ్యులు

మేదరమెట్ల/అద్దంకి/జే.పంగులూరు/అద్దంకి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీభద్రారెడ్డి అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గాంధీనగర్‌లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటింకీ తిరుగుతూ జగన్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ పథకాలను, గ్రామాభివృద్ధిని వివరిస్తూ ఆయన ముందుకు సాగారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌లకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

✦ అద్దంకి మండలంలోని సాధునగర్, శాంతినగర్, కొరిశపాడులో అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి మేనల్లుడు త్రివేణ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటింకీ వెళ్లి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

✦ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అద్దంకిలో ఎమ్మెల్యేగా హనిమిరెడ్డిని, బాపట్ల ఎంపీగా నందిగం సురేశ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల నాయకుడు నరసింహారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం పట్టణంలోని 20 వార్డు, కాకతీయ నగర్, ఎల్‌ఈఎఫ్ నగర్, ఆయిల్‌మిల్లు రోడ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

✦ సీఎం జగన్‌కు ఓటేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని.. చంద్రబాబుకు ఓటు వేస్తే పంగనామాలు పెడతాడని అద్దంకి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సతీమణి పానెం ఆదిలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని బైటమంజులూరు గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర భట్రాజుల సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చక్రం జ్యోతి, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు, మండల పార్టీ ఇన్‌చార్జీ బిజ్జం శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ చక్రవరం రుక్మిణమ్మ తిరుమలరాజు, ఎంపీటీసీ సభ్యులు సరికొండ అప్పలరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చక్రవరం భాస్కర్ రాజు, కొండమూరు సర్పంచ్ బండి శివకుమారి, రైతు సంఘం నాయకులు రామాంజినేయులు పాల్గొన్నారు.


అద్దంకి పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి


కొరిశపాడులో మేనిఫెస్టో వివరిస్తున్న త్రివేణ్‌కుమార్‌రెడ్డి

ఐకమత్యంతో వైఎస్సార్ సీపీని గెలిపిస్తాం

- ఎమ్మెల్సీ తూమాటి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రామనాథంబాబు


ఎమ్మెల్సీ మాధవరావు రామనాథంబాబులతో పావులూరు గ్రామ ప్రజలు

ఇంకొల్లు (చినగంజాం): గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఉండి యడం బాలాజీ గెలుపు కోసం కృషి చేస్తామని గ్రామ ప్రజలు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథం బాబు సమక్షంలో గురువారం రాత్రి గ్రామ ప్రజలంతా తమలోని వైషమ్యాలను వీడి సమావేశం అయ్యారు. మండలంలోని పావులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తమ గ్రామంలో వైఎస్సార్ సీపీని గెలిపించుకుంటామని, గతంలో కంటే ఎక్కువ మెజార్టీ పార్టీకి తీసుకొచ్చేందుకు ఒకే తాటిపై నడచి ప్రయాణిస్తామని వారంతా ముక్త కంఠంతో తెలియజేశారు. పర్చూరు శాసన సభ్యుడిగా యడం బాలాజీ, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఇంకొల్లు మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు, సొసైటీ ప్రెసిడెంట్ పులఖండం రామకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ బొల్లెద్దు లుధియమ్మ, మాజీ సర్పంచ్ పులఖండం భద్రారెడ్డి, వెంకారెడ్డి, తాడిపర్తి సుబ్బారెడ్డి, చాగంటి అంజిరెడ్డి, గాదె బద్రిరెడ్డి, మొలకా సుబ్బారెడ్డి, సింహాద్రి సుబ్బారెడ్డి, యద్దనపూడి హరిప్రసాద్, మున్నంగి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.